ప్రజాస్వరం
PRAJASWARAM తెలుగు దినపత్రిక
Bullet Edition
సోమవారం 12 జనవరి 2026 www.prajaswaramdailly.com 4 PM

# దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నా

## ఇది మంచి కల్చర్ కాదు

## మంత్రి శ్రీధర్ బాబు



హైదరాబాద్, ప్రజాస్వరం
మంత్రులు, ఐఏఎస్ అధికారులపై దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వంలో ఎంతో నిష్పక్షపాతంగా పని చేస్తిన్న అధికారులపై తప్పుడు ప్రచారం తగదని తెలిపారు. ఇది మంచి కల్చర్ కాదు, దయచేసి ఇలాంటివి ప్రచారం చేయొద్దని మీడియాకి, సోషల్ మీడియా హ్యాండిల్స్ కి విజ్ఞప్తి చేస్తున్నా నని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.

# సుప్రీంకు మా అభ్యంతరం చెప్పాం

## పోలవరం ప్రాజెక్టులో ఏపీ అనేక నిబంధనల ఉల్లంఘున చేసిందని నివేదించాం

## సూట్ ఫాంతో రండి అని న్యాయస్థానం చెప్పింది

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హైదరాబాద్, ప్రజాస్వరం**
నల్లమల సాగర్ ప్రాజెక్టుపై కోర్టుకు మా అభ్యంతరం చెప్పాం అని మంత్రి ఉత్తమ్ తెలిపారు. విచారణ సమయంలో నేనూ కోర్టులోనే ఉన్నానని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో ఏపీ అనేక నిబంధనల ఉల్లంఘున చేసిందన్న విషయాన్ని కోర్టు దృష్టికి తీసుకొచ్చాం అని తెలిపారు. ఎలాంటి అనుమతులు లేకుండా ముందుకు వెళ్తున్నారని అభిషేక్ సింఘ్వి వాదించారని చెప్పారు. సూట్ ఫామ్ లో రండి అని కోర్టు స్పష్టం చేసిందన్నారు. తెలంగాణ నీటి హక్కులను కాపాడటం కోసం అన్ని ప్రయత్నాలు చేస్తున్నానని





మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.

**సుప్రీంకోర్టులో నల్లమల సాగర్ ప్రాజెక్టుపై రిట్ పిటిషన్ ను తెలంగాణ ప్రభుత్వం ఉపసంహరించుకున్న ది. సివిల్ సూట్ ఫైల్ చేస్తామని కోర్టుకు తెలంగాణ సర్కార్ తెలిపింది. గోదావరి నదీ జలాల విషయంలో మహారాష్ట్ర, కర్ణాటక వాదనలు కూడా వినాల్సి ఉందని కోర్టు చెప్పింది. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ కి విచార ణార్హత లేదని స్పష్టం చేసింది.**



# 'బాలభరోసా', "ప్రణామ్" డే కేర్‌సెంటర్ల ప్రారంభం

**హైదరాబాద్, ప్రజాస్వరం**
ప్రజా భవన్ లో 'బాల భరోసా' పథకం, "ప్రణామ్" డే కేర్ సెంటర్ల ప్రారంభించారు.
దివ్యాంగులకు సహాయ ఉపకరణాల ఉచిత పంపిణీ చేయనున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, దామోదర రాజనర్సింహ, సీతక్క, ఎంపీలు బలరాం నాయక్, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా చూస్తూ వ్యక్తి మృతి



**కూకట్ పల్లి, ప్రజాస్వరం**
మెగాస్టార్ చిరంజీవి నటించిన మన శంకర వరప్రసాద్ గారు సినిమా చూస్తూ వ్యక్తి చనిపోయాడు. కూకట్ పల్లిలోని అర్జున్ థియేటర్ లో విషాద ఘటన చోటుచేసుకుంది. సినిమా చూస్తున్న సమయంలో హార్ట్ స్ట్రోక్ వచ్చి చనిపోయినట్లు సమాచారం. విషయం తెలుసుకొన్న పోలీసులుమృతదేహాన్ని ఆస్పత్రికి తరలించారు.

# సీబీఐ కోర్టు కు విజయ్

## కరూర్ తొక్కిసలాట ఘటనలో విచారణ


**ఢిల్లీ, ప్రజాస్వరం**
ఢిల్లీకి టీవీకే పార్టీ అధ్యక్షుడు, సినీ నటుడు విజయ్ సీబీఐ కోర్టుకు హాజరయ్యారు. కరూర్ తొక్కిసలాట ఘటనలో సీబీఐ విచారించనుంది. మూడు రోజుల క్రితమే విజయ్ కి సీబీఐ నోటీసులిచ్చింది. తొక్కిసలాట ఘటనలో ఏకంగా 41 మంది మృతి చెందడం విదితమే. సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు ముగురు సభ్యుల కమిటీని సుప్రీం కోర్టు నియమించింది.ఐ నోటీసులిచ్చింది. తొక్కిసలాట ఘటనలో ఏకంగా 41 మంది మృతి చెందడం విదితమే. సీబీఐ దర్యాప్తును పర్యవేక్షించేందుకు ముగ్గురు సభ్యుల కమిటీని సుప్రీం కోర్టు నియమించింది.





# పీఎస్ఎల్‌వీ-సీ62 ప్రయోగంలో అంతరాయం

శ్రీహరికోట:
ఇస్రో పీఎస్ఎల్వీ–సి62 ప్రయోగంలో పీఎస్3 దశ చివరిలో ఒక సాంకేతిక లోపం తలెత్తిందని అంతరిక్ష సంస్థ ఎక్స్ పోస్ట్‌లో తెలిపింది. పీఎస్ఎల్వీ సీ62 రాకెట్ ప్రయోగం మూడో దశ వరకు సాఫీగా సాగిందని ఇస్రో ఛైర్మన్ వెల్లడించారు. మూడో దశ తర్వాత ప్రయోగానికి కొంత అంతరాయం కలిగిందని వివరించారు. పీఎస్ఎల్వీ సీ62 రాకెట్ ప్రయోగం నాలుగు దశల్లో పూర్తి కావాల్సి ఉంది. డేటా విశ్లేషించి మరిన్ని వివరాలు ప్రకటిస్తామని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ వెల్లడించారు.



**అహ్మదాబాద్ లోని సబర్మతి నది తీరంలో ఇంటర్నేషనల్ కైట్ ఫెస్టివల్ వేడుకలో పాల్గొని ప్రధాని మోదీ పతంగిని ఎగుర వేశారు.**

అహ్మదాబాద్, ప్రజాస్వరం

# అంతా మాట్లాడుకొని నిర్ణయం తీసుకున్నాం

## మంత్రి కోమటిరెడ్డి

హైదరాబాద్ , ప్రజాస్వరం
టికెట్ ధరల పెంపు విషయంలో అంతా కూర్చొని మాట్లాడుకున్న తర్వాతే నిర్ణయం తీసుకున్నామని తెలంగాణ సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సినిమా టికెట్ ధరల పెంపు అంశంపై మరోసారి స్పందించారు. "సంధ్య థియేటర్ ఘటన తర్వాత టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని నేను, ముఖ్యమంత్రి ప్రకటించిన మాట వాస్తవమే. ఆ తర్వాత మేమంతా కూర్చొని మాట్లాడుకుని మా నిర్ణయాన్ని సవరించాం. ఒకవేళ టికెట్ ధరలు పెంచాల్సి వస్తే 20శాతం సినీ కార్మికుల సంక్షేమానికి ఇవ్వాలని షరతు పెట్టాం. అందుకు అనుగుణంగానే కొన్ని సినిమాలకు ఇచ్చాం. దీనిపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ సమయంలో నేను హైదరాబాద్ లో లేను. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా నల్గొండ, భువనగిరి జిల్లాలను పర్యవేక్షిస్తున్నా. అప్పుడే జీవో ఇచ్చారు. మా ముఖ్యమంత్రి ఏ శాఖల విషయంలోనూ జోక్యం చేసుకోరు. అందరినీ కలుపుకొని వెళ్తారు" అని అన్నారు.

